కర్నూలు । నంద్యాల
వార్త
21 అక్టోబర్ , 2024 సోమవారం పేజీలు 4

# గ్రామాల అభివృద్ధికి పెద్దపీట : ఎమ్మెల్యే గిత్తా జయసూర్య



నందికొట్కూరుటౌన్, అక్టోబర్ 20, ప్రభాతవార్త : వైసీపీ హయాంలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురైన గ్రామ పంచాయతీల అభివృద్ధికి తెదేపా హయాంలో పెద్దపీట వేశామని నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. ఆదివారం మండలంలోని మల్యాల, శాతనకోట గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమాల్లో భాగంగా పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే జయసూర్య భూమిపూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని వైసీపీ ప్రభుత్వం సద్వినియోగం చేసుకోలేకపోయిందన్నారు. దేశానికి పట్టు కొమ్మలు గ్రామాలని, అలాంటి గ్రామపంచాయతీలకు ఐదేళ్లలో ఎలాంటి నిధులు మంజూరు చేయకపోవడంతో గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిపోయాయ న్నారు. గ్రామసర్పంచ్‌లు అయితే తమను ఎన్నుకున్న ప్రజలకు ముఖం చూపలేక రాష్ట్రంలో చాలా గ్రామాల్లో వారు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొందన్నారు. గ్రామాల అభివృద్ధి చేయలేని సర్పంచ్‌లు నిధులు లేక ఉత్సవ విగ్రహాలుగా మారారన్నారు. గ్రామపంచాయతీల నిధులు కూడా దారి మళ్లించి వాటిని ఎందుకు వినియోగించారో కూడా తెలియని పరిస్థితి వైసీపీ హయాంలో నెలకొందన్నారు. తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేశారన్నారు. గ్రామాల్లో సీసీ రహదారుల ప్రారంభానికి వస్తుంటే ఎంత కాలానికి రహదారులకు మోక్షం వచ్చిందా అంటూ చర్చించుకోవడం కన్పిస్తుందన్నారు. ప్రతి గ్రామంలో మంచినీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు. తెదేపా హయాంలో గ్రామాలు అభివృద్ధి బాటలో పయనిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం శర్మ, తెదేపా నాయకుడు మాండ్రసురేంద్రారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# పల్లెపండుగతో గ్రామాలకు.. మహార్దశ..!

**- ఆలూరు తెదేపా ఇంచార్జ్ వీరభద్రగౌడ్**

ఆలూరు, అక్టోబరు 20, ప్రభాతవార్త

రాష్ట్ర ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లెపండుగ కార్యక్రమంతో గ్రామాలకు..మహార్ధశ..కలిగిందని ఆలూరు తెదేపా ఇంచార్జ వీరభద్రగౌడ్ అన్నారు. ఆదివారం ఆలూరు పట్టణంలోని మఠ్రిస్వామి మఠం వద్ద రూ.48లక్షలతో సిసిరోడ్లు, మరియు మినీ గోకుల షెడ్లకు ఇంచార్జ వీరభద్రగౌడ్ నాయకులతో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వీరభద్రగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆద్వర్యంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంవైపు తీసుకెళ్లేందుకు ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గ్రామాల్లో ఏవైన సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే సమస్యను పరిష్కరిస్తామన్నారు. అనంతరం తెదేపా నాయకులు, కార్యకర్తలు ఇంచార్జ వీరభద్రగౌడ్‌ను పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు నరసప్ప, వన్నూరువలి, జగన్, మణేకుర్తి వెంకటేష్, అరికెర గోపాల్, జనసేన, బిజెపి నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



# లిక్కర్ దందా.. తమ్ముళ్లదేనా..!

- గుడ్‌విల్‌తో కొన్ని.. 30% వాటాలతో కొన్ని.. బెదిరింపులతో మరెన్ని..!?
- కోడుమూరు, నందికొట్కూరు వివాదాలేనా
- బాబు హెచ్చరికలకు అంతంత మాత్రమే స్పందన
- ఇక వ్యాపారంలో సిండికేట్ మాయాజాలమేనా..?





**మద్యం వ్యాపారంపై తెలుగు తమ్ముళ్ల పట్టు బిగుసుకుందా.. అనే ప్రశ్న ప్రస్తుత హాట్ టాపిక్. అందుకు అవుననే సమాధానం చెప్పవచ్చు.. దాదాపు అన్ని షాపులు వారి వశమైనట్లే అని చెప్పక తప్పదు.. నయానా భయానా అందర్నీ కలుపుకున్నారని.. కాదు కాదు.. లోబర్చుకున్నారని చెప్పవచ్చు. మద్యం వ్యాపారంలో అధికార పార్టీలోనే వేరువేరు వర్గాలు పోటీపడ్డాయి. ఆ పోటీ కాస్త రోడ్డున పడి... మద్యం వ్యాపార కోసం కొట్టుకున్న తమ్ముళ్లు అనే చర్చ కూడా జరిగింది. చివరకు షాపులు అన్నీ తెరుచుకుంటూ... ఉన్నాయి. మరి ఇందులో ఎవరి వాటా ఎంత.. ఏ సిండికేట్‌కు ఎవరు బాస్.. అనే విషయాలు నిదానంగా వెలుగులోకి వస్తాయి. ఏది ఏమైనా మద్యం వ్యాపారం సైకిల్ పార్టీకి బురద అంటించింది అని చెప్పక తప్పని పరిస్థితి.**

కర్నూలు, అక్టోబర్ 20, ప్రభాతవార్త : మద్యం పాలసీ మారింది. మద్యం షాపులకు లక్కీ డిప్ వేశారు. అంతా పారదర్శకం. ఎవరైనా టెండర్ వేసుకోవచ్చు. ఎవరికి వస్తే వారే వ్యాపారాలు చేసుకోవచ్చు.. అంటూ ప్రభుత్వం ఉదరగొట్టింది. అది నమ్మి చాలా మంది టెండర్లు వేశారు. దాంతో ప్రభుత్వానికి టెండర్ డిపాజిట్ల రూపంలో భారీ మొత్తం దక్కింది. అదే క్రమంలో షాపులు సైతం లక్కీ డిప్ ద్వారా కేటాయించారు. అందులో తెలుగు తమ్ముళ్లకు అంతంత మాత్రమే దక్కాయి. దీంతో తీవ్ర సంతృప్తి వ్యక్తం చేశారు. ఇలా అయితే కార్యకర్తలు ఎలా బతకాలి.. ఖర్చులు ఎలా పెట్టుకోవాలి.. అంటూ బహిరంగంగా మాట్లాడారు. అయితే కొందరు నాయకులు మాత్రం అధికారం మాది.. అంగళ్లు మావే.. అంటూ మద్యం వ్యాపారాన్ని ఒక గూటి కిందకు తెచ్చేందుకు ప్రయత్నం చేశారు. నియోజకవర్గాల వారీగా సిండికేట్ చేసేందుకు ప్రయత్నించారు. ఆ ప్రయత్నంలో కొన్నిచోట్ల తీవ్ర పరిణామాలు ఎదురయ్యాయి. కొన్నిచోట్ల ఇష్టం ఉన్న.. లేకపోయినా సదరు నాయకులకు షాపులు అప్పగించారు. మరికొన్నిచోట్ల పెట్టుబడి లేకుండా 30% వాటా ఇచ్చేందుకు అంగీకరించి షాపులు తెరుచుకున్నారు. మరికొన్ని చోట్ల సిండికేట్కు షాపులను అప్పగించి గుడ్ బిల్ తీసుకున్నారు. రకరకాల మార్గాలలో మద్యం వ్యాపారాన్ని దాదాపుగా నాయకులు చేతిలోకి తీసుకున్నారు. శనివారం రోజుకు కర్నూలు జిల్లాలో 9 దుకాణాలు,

• వివరాలు 2లో

# ట్రాఫిక్ నియంత్రణ పట్ల ప్రత్యేక చర్యలు

**- నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలు**
**- డీయస్పీ సోమన్న**

ఆదోనిలీగల్, అక్టోబర్20, ప్రభాతవార్త; రోజురోజుకు పెరుగుతున్న పట్టణ ట్రాఫిక్‌రీత్యా ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు సబ్ డివిజనల్ అధికారి (డీయస్పీ) డి.సోమన్న, ట్రాఫిక్ సీఐ గంటా సుబ్బారావు తెలిపారు. ఈ మేరకు ఆదివారం వారు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణంలో ఉన్న పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్, రాంగ్‌రూట్, ఓవర్‌లోడ్, డ్రైవింగ్ లైసెన్సలు, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయడం లాంటి వాటిపై చర్యలు ముమ్మరం చేస్తున్నట్లు తెలిపారు. ఈవారం నుంచే పట్టణంలోని శ్రీనివాస భవన్ రోడ్డు నుంచి వన్ టౌన్ పోలీస్‌స్టేషన్ వరకు రోజుకో పక్క వాహనాల పార్కింగ్ ఉండేటట్లు చర్యలు తీసు కుంటున్నామన్నారు. ట్రాఫిక్ రద్దీ రీత్యా పట్టణం లో 22 పోలీసు పాయింట్లను ఏర్పాటు చేశామన్నారు. ట్రాఫిక్ సిబ్బంది సమస్యల వల్ల తిమ్మారెడ్డి బస్టాండు, ఎంఎంరోడ్డు, జైన్ టెంపుల్, ఓవర్ బ్రిడ్జి, వైజీఆర్ సర్కిల్ (పీసీఆర్)లలో ప్రత్యేక చర్యలు ఉన్నట్లు తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పట్ల రాత్రి 7 గంటల నుంచి దాడులు జరుగు తాయన్నారు. ఈ రెండురోజుల్లో ట్రాఫిక్ ఆధ్వర్యంలో 70కేసులు నమోదు చేసి చలానాలు కట్టేలా చర్యలు తీసుకున్నామన్నారు. అక్రమ ప్లెక్సీలను తొలగించి ట్రాఫిక్ నియంత్రణ చర్యలు వేగవంతం చేస్తున్నట్లు డీయస్పీ తెలిపారు.



# అభివృద్ధి పథకాలతో పల్లెలు పరుగులు పెడుతున్నాయి.

**: ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి**



గోనెగండ్ల అక్టోబరు 20 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వ పాలనలో పల్లెలు అభివృద్ధి పనులతో పరుగులు పెడుతున్నాయని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పెద్దనేలటూరు, గుల్లమొరుసు గ్రామాలలో పల్లెపండుగ కార్యక్రమం నిర్వహించారు. పెద్దనేలటూరు గ్రామంలో జలజీవన్ మిషన్ కింద రూ.96.8లక్షలలో నిర్మించే నీటి ట్యాంక్ కు భూమిపూజలు చేశారు. రూ.20లక్షలతో ఏర్పాటు చేసే సీసీరోడ్డుకు, గోకుల ం షెడ్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. అలాగే గుల్లమొరుసు గ్రామంలో రూ.40లక్షలతో పెద్దమరివీడు, చిన్నమరివీడు గ్రామాల అప్రోచ్ రోడ్డు కు కూడా భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమం గ్రామాల అభివృద్ధికి మహర్ధశంగా మారిందన్నారు. గ్రామాలలో తాగునీటి సమస్య లేకుండా చేసేందుకు కృషి చేస్తున్నామని అందులో బాగంగా నే ప్రతి గ్రామంలో ఓహెచ్ ఆర్ ట్యాంక్‌లను నిర్మించేందుకు భూమిపూజలు చేస్తున్నామని తెలిపారు. జలజీవన్ మిషన్ కింద ప్రతిఇంటికి ఉచితంగా కొళాయిని అందజేస్తామని హామీ ఇచ్చారు. అలాగే గ్రామాలలోని రైతులకు సాగు నీరు అందించేందుకు గాను తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. అలాగే గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం 15వ ఆర్థిక సంఘం నిధులకు పంచాయతీకే కూటమి ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో గ్రామాణ ప్రాంతాల ప్రజలు అభివృద్ధి పనులకు నోచుకోక ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మణిమంజరి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ శ్రీనివాసులరెడ్డి, ఎపీవో మహ్మద్‌భాషా, ఉస్మాన్‌బాషా, టీడీపీ మండల కన్వీనర్ నజీర్‌సాహెబ్, తిరుపతయ్యనాయుడు, మాజీ సర్పంచ్ వీరన్న, బసరాజుస్వామి, శేషప్ప నాయుడు, శిల్పిశ్రీనివాసులు, రాముడు, రామాంజినేయులు, గోపాల్, సోమన్న, నారాయణ, రాజశేఖర్, చిన్ననేలటూరు నాగన్న, హరికృష్ణ, దానమయ్య, ఎర్రన్న, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# సబ్ రిజిస్ట్రార్‌లు లేక.. సమస్యలు..!

- : కల్లూరు, కర్నూలు రిజిస్ట్రార్ ఆఫీసులలో ఇన్చార్జిల పాలన
- : వినియోగదారులకు సరైన సమాచారం ఇవ్వలేని పరిస్థితి
- : డాక్యుమెంట్ రైటర్ల అసంతృప్తి
- : కార్యాలయంలో దళారీలతో వసూళ్లు



**కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రిజిస్ట్రేషన్ వ్యవహారంలో సమస్యలు వస్తున్నాయి. ఎంతో పెద్ద మొత్తంలో ఆదాయాన్ని అందించే కల్లూరు, కర్నూలు సబ్ రిజిస్టర్ కార్యాలయాలు ఇన్చార్జిల పాలన ఉండడంతో సమస్యలు తలెత్తుతున్నాయి. సాధారణ సేల్ డీడ్ మినహా ఇతర డాక్యుమెంట్లకు కాలయాపన తప్పనిసరి. కొన్ని రకాలైన మార్టిగేజ్ అయితే పెండింగ్లో పెట్టేస్తున్నారు. అన్నింటికీ కారణం ప్రస్తుతం ఉన్న ఇన్చార్జిలకు సరైన అవగాహన లేకపోవడం. అంతేగాక అసలే ఇన్చార్జీలు ఆపై దళారీల వ్యవహారం. దీంతో పలువురు డాక్యుమెంట్ రైటర్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.**

కర్నూలు, అక్టోబర్ 20, ప్రభాతవార్త : కల్లూరు, కర్నూలు సబ్ రిజిస్టర్ కార్యాలయాలకు సాధారణ బదిలీల్లో సబ్ రిజిస్ట్రార్‌లను బదిలీ చేయలేదు. అందుకు కారణం అక్కడికి వెళ్లేందుకు సబ్ రిజిస్ట్రార్‌లు అయిష్టత వ్యక్తం చేయడమేననే చర్చ జరుగుతోంది. అందరూ వారి వ్యక్తిగత కారణాలతో పని చేయలేమని చెప్పినప్పుడు ఉన్నతాధికారులు అడ్మినిస్ట్రేషన్ గ్రౌండ్ మేరకు.. కార్యాలయాల పరిధి, ఆదాయము, స్థాయిని బట్టి సబ్ రిజిస్ట్రార్‌లను నియమించాలి. కానీ ఇక్కడ ఆ పని జరుగలేదు. సీనియర్ అసిస్టెంట్లను ఇన్చార్జిలుగా నియమించారు. వారికి పని పట్ల పూర్తి అవగాహన లేదని కొందరు డాక్యుమెంట్ రైటర్లు బహిరంగంగా చెబుతున్నారు. అంతేకాక దళారులను పెట్టుకొని వారితో వసూళ్లు చేస్తున్నట్లు కూడా ఆరోపణలు వస్తున్నాయి. ఇంకో కొసమెరుపు ఏమిటంటే సదరు దళారులను మీడియా ప్రతినిధులని కవర్ చేస్తున్నారు. ఇదో రకం ఎత్తుగడగా తెలుస్తోంది. కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కల్లూరు, కర్నూలు మండల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో గతంలో రోజుకు 40 నుంచి 100 డాక్యుమెంట్లు రిజిస్టర్ అయ్యేవి. ఆ మేరకు ప్రభుత్వానికి ఆదాయం కూడా వచ్చేది. అదే క్రమంలో ప్రభుత్వ లక్ష్యాల మేరకు పనులు జరిగేవి. కానీ అక్కడ పనిచేసిన కొందరు అక్రమాలకు పాల్పడ్డారని మీడియాలో కథనాలు వచ్చాయి. దీంతో కొందరిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంది. దీంతో ఆ కార్యాలయాలలో పని చేసేందుకు సబ్ రిజిస్ట్రార్‌లు అయిష్టత వ్యక్తం చేస్తున్నారనే వాదన ఒక వైపు ఉంది. కాగా సదరు కల్లూరు, కర్నూలు ప్రైమ్ ఏరియాలో ఉన్నందున అక్కడ ప్రభుత్వానికి వచ్చే ఆదాయం ఎక్కువ. అదే క్రమంలో ప్రభుత్వ, వక్ఫ్ బోర్డ్, చుక్కల భూములు, ఇనాం భూములు తదితర రిజిస్ట్రేషన్ నిషేధిత భూములు చాలానే ఉన్నాయి. వాటి నుంచి అక్రమార్కులకు ఆదాయం కూడా ఎక్కువగా ఉంటుంది. కావున ఈ రెండు కార్యాలయాల్లో సబ్ రిజిస్ట్రార్ పోస్ట్ కావాలంటే ఉన్నతాధికారులకు పెద్ద ఎత్తున ముడుపుల చెల్లించాల్సి ఉండడంతో సబ్ రిజిస్ట్రార్‌లు ఇక్కడికి రావడం లేదని వాదన వినిపిస్తోంది. అయితే గతంలో ఇక్కడ పనిచేసిన కొందరు సబ్ రిజిస్ట్రార్ ఇక్కడికి వచ్చేందుకు ఇష్టంగా ఉన్నప్పటికీ...

• వివరాలు 2లో

# మండలంలో పల్లె పండుగ గ్రామ అభివృద్ధి వారోత్సవాలకు భూమి పూజ

- : రూ.1.40లక్షలతో పంచాయతీలలో సీసీరోడ్ల పనులు ప్రారంభం
- : వడ్లరామాపురం, శ్రీపతిరావుపేట, కురుకుంద, పిన్నాపురం అభివృద్ధి
- : నియోజకవర్గాని అభివృద్ధి చేయడమే ఎన్‌డిఏ ప్రభుత్వ ఆశయం
- : శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి



**ఆత్మకూరు, అక్టోబర్20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 100 రోజుల పరిపాలనలో గ్రామ పంచాయతీలో అభివృద్ధి కోసం శ్రీశైలం నియోజకవర్గంలో రూ.20కోట్ల రూపాయాలతో పల్లె పండుగ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం అదివారం ఆత్మకూరు మండల పరిధిలోని ఫిన్నాపురం, వడ్లరామాపురం, శ్రీపతిరావుపేట, కురుకుంద గ్రామాలలో ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి భూమి పూజ చేశారు. ముందుగా పిన్నాపురం గ్రామ సర్పంచ్ మహనంది గంగాదేవి, టిడిపి సీనియర్ యువ నాయకులు రాజేంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి పూలపుష్పాలతో ఆహ్వానం పలికారు. రూ.45లక్షల రూపాయాలతో సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. శ్రీపతిరావుపేట గ్రామంలో రూ.20లక్షలు నిధులతో గ్రామ సర్పంచ్ వాణి, వెంకటరమణ, సోంపల్లి సుబ్బారెడ్డ, నాగేశ్వర రావు, కురుకుంద గ్రామంలో రూ.40లక్షలు నిదులతో మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో, పక్రుద్దున్, బాబు, మదు, వడ్లరామాపురం గ్రామంలో 35లక్షలు నిధులతో మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి, శ్రీరామ్‌రెడ్డి (చిన్న), ధర్మారెడ్డి, ఆద్వర్యంలో భూమి పూజ ప్రారంబోత్సవాలు కొనసాగించారు. ఈ సందర్బంగా ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమాలతో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చేసే దిశగా ఎన్‌డిఏ ప్రభుత్వం ధ్యేయమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పట్టణాలను తలపించే విదంగా గ్రామాల అభివృద్ది చేసేందుకు నిధులు కేటాయించడం మంచి శుభపరిణామని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు కావాల్సిన మౌళిక సదుపాయాలు కల్పించే విదంగా ఎన్‌డిఏ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. సీసీరోడ్లు, డ్రైనేజి కాల్వలు, వీటితో పాటు మంచినీటి పైప్పులైన్లు, అంతర్గత రహదారుల మరమ్మత్తులు తదితర అభివృద్ది పనులు చేపట్టే విదంగా ముందుకు వెళ్తున్నామని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కరం కోసం నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటానన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో వివిద గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు రమణారెడ్డి, లింగస్వామి, మాజీ సర్పంచ్ మదు, చిన్న ఈదన్న, అలిబాష, మాజీ ఎంపిపి వెంకటరమణ, ఈశ్వర్, మదు, రమేష్, పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గోన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందించాలి

**- ఎమ్మెల్యే విరూపాక్షి**



హాలహర్వి, అక్టోబర్20, ప్రభాతవార్త; పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు సకాలంలో అందించాలని ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి అధికారులను ఆదేశించారు. ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. పార్టీలకు అతీతంగా అర్హులైనప్రరరతి లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని అధికారులను ఆదేశించారు.

# మహిళలు.. తస్మత్ జాగ్రత్తా..!?

- : షాపింగ్ చేసే సమయంలో మీ ఫోన్ నెంబరులు ఇవ్వదండి
- : మహిళలను ఫోన్ ట్రాపింగ్ చేసి జీవితాలతో ఆడుకుంటున్న మానవ మృగాళ్లు
- : ఆత్మకూరులో పలు వ్యాపార రంగాలలో యువకులు మహిళలనే టార్గెట్
- : మానవ మృగాళ్లపై ప్రత్యేక నిఘా ఉంచాలి

ఆత్మకూరు, అక్టోబర్20, ప్రభాతవార్త: మానవ మృగాళ్లు నేటి సమాజంలో మహిళలు, చిన్నారులపై జరుగుతున్న అత్యాచారాలు, లైంగిక దాడులు, దౌర్జన్యాలతో మహిళలు ప్రాణాలను కోల్పోతూ ఎంతో మంది తమ జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నారు. మహిళలు తస్మత్ జాగ్రత్తా...!? అంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికి కొందరు మానవ మృగాళ్లు వ్యాపార రూపంలో షాపింగ్‌లకు వచ్చే మహిళలను టార్గెట్ చేస్తూ ఫ్యామీలిలను విడాకులు తీసుకోని వచ్చే వరకు వ్యవహరిస్తున్న తీరు ఆత్మకూరు పట్టణంలో చోటు చేసుకుందని చెప్పవచ్చు. భార్య భర్తలు కలిసి మెలసి 100 సంవత్సరాలు జీవించి పిల్లపాపాలతో కళకళలాడాల్సిన కుటుంబాలతో ఫోన్ నెంబరుల ద్వారా ట్రాఫింగ్ చేసి మహిళల కుటుంబాలను సర్వనాశనం చేస్తున్న ఆకాతాయిలపై ప్రత్యేక నిఘా ఉంచాల్సిన సమయం ఆసన్నమైంది. కొందరు మహిళలు వివిద పనుల నిమిత్తం షాఫింగ్‌లో ఇంటి అవసరాల వస్తువులను కొనుగోలు చేసుకునేందుకు స్నేహ పూర్వకంగా బయటికి వెళ్తాంటారు. అయితే మరి కొందరు మానవ మృగాళ్ల కేవలం మహిళలను, చిన్నారులను టార్గెట్ చేస్తూ అత్యాచారాలకు పాల్పడుతున్న సంఘటనలు తలెత్తునే ఉన్నాయి. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న లైంగిక దాడులు, అత్యాచారాలను నివారించాల్సిన అధికారులే మౌనం పాటిస్తున్నారు. అసలు ఆత్మకూరు పట్టణంలో ఏమి జరుగుతుందనే విషయాలు తెలియాల్సి ఉంది. ఇటివలే కాలంలో ఓ కుటుంబానికి చెందిన ఫ్యామీలి విషయంలో ఓ వ్యాపారస్తుడు మహిళ పోన్ నెంబరును ట్రాఫ్ చేసి భర్తకు విడాకులే ఇచ్చే వరకు వ్యవహారం కొనసాగుతుంది. ఎవరికి చెబుకోలేని ఆ భర్త ఏమి చేయాలనో అర్థం కావడం లేదు. మూడు ముళ్ళ బందంను విడతీసుకోని మానవ మృగాల కోసం పరుగులు తీస్తాం అనే తీరుగా మారిందని చెప్పవచ్చు. ఇప్పటికైన మహిళలు చిన్నారులు తస్మత్ జాగ్రత్తగా ఉంటూ షాఫింగ్ మాల్ దగ్గర, వ్యాపార రంగాల దగ్గర తమ పోన్ నెంబరులు వివరాలు ఇవ్వకుండా జాగ్రత్త పడ్డాలని పలు మహిళ సంఘాలు కోరుతున్నారు.

# ఆర్టీసీ బస్సు లారీ.. ఢీ

నందికొట్కూరు, అక్టోబర్ 20, ప్రభాతవార్త: బ్రాహ్మణకొట్కూరు పోలీసు స్టేషన్ పరిధిలోని భారత్ పెట్రోలు బంక్ వద్ద ఆర్టీసీ బస్సు లారీ ఎదురు ఎదురుగా ఢీకొన్న సంఘటన. ఆదివారం ఆత్మకూరు డిపో బస్సు కర్నూలు నుండి ఆత్మకూరు వైపు వెళుతుండగా నందికొట్కూరు నుండి కర్నూలు వైపు వెళతున్న లారీ రెండు కొన్నాయి. అయితే బస్సులోని ప్రయాణికులు ఎలాంటి గాయాలు కాకుండా సురక్షితంగా బయట పడడంతో అందరు ఊపిరిపీల్చుకున్నారు. ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా పోలీసులు వాహనాలను తొలగించారు.



## లిక్కర్ దందా.. తమ్ముళ్లదేనా..!

(మొదటి పేజీ తరువాయి ) :

నంద్యాల జిల్లాలో 6 దుకాణాలు వివాదాల కారణంగా తెరుచుకోలేదు. ఆ విషయంపై ఎక్సైజ్ అధికారులను అడగగా వివాదాలు లేవు. లక్కీ డిప్ ద్వారా షాపులు దక్కించుకున్న వారు ప్రభుత్వానికి చెల్లించాల్సి న డబ్బు చెల్లించారు. కానీ వారికి షాపులు అద్దెకు దొరకకపోవడంతోటే ఆలస్యం అవుతుందని చెప్పారు. ఆదివారానికి పత్తికొండలో రెండు దుకాణాలు, కోడుమూరులో 2 దుకాణాలు, నందికొట్కూరులో ఒక షాపు, కర్నూలులో ఒక షాపు, ఎమ్మిగనూరులో ఒక షాపు ఓపెన్ కాలేదు. మరి అందుకు కారణాలు కూడా అంచనా వేయవచ్చు. రాజకీయ వివాదాలతో ఉన్న సదరు షాపుల విషయంలో కొంత ఉద్రిక్త పరిస్తితులు ఉన్నాయి.

కర్నూలు మండల పరిధిలోని ఒక షాపు విషయంలో ఇద్దరు టిడిపి నాయకులు సై అంటే సై అనుకున్నారు. చివరకు ఒక నాయకుడు గెలిచాడు. మరి ఓడిన నాయకుడు ఊరుకుంటాడా.. లేక మరేం చేస్తాడు. ఇదే పరిస్థితి నందికొట్కూరులో ఉంది. అక్కడ ఒక దుకాణం విషయంలో తీవ్ర వివాదం నెలకొంది. ఈ విధంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో లిక్కర్ వ్యాపారం పై తెలుగుదేశం పార్టీ నాయకులు పట్టు సాధించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశారు. అయితే దాదాపుగా సదరు మద్యం వ్యాపారం అధికార పార్టీ నాయకుల చేతికి దక్కిందనే చర్చ జరుగుతుంది. ఏది ఏమైనా అధికార పార్టీ వ్యాపారం దక్కించుకునేందుకు చేసిన ప్రయత్నాలు ఆ పార్టీకి చెడ్డ పేరు తీసుకొచ్చాయని చెప్పవచ్చు. ఆ విషయంపై ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు స్వయంగా స్పందించడం గమనార్హం. మద్యం వ్యాపారంపై తెలుగు తమ్ముళ్లకు ఆయన హెచ్చరికలు జారీ చేసి వివాదాలు లేకుండా చూడాలని ఆదేశించారు. మొత్తానికి మద్యం వ్యాపారం ఇక ఒకే అధీనంలో ముందుకు సాగే పరిస్థితి వచ్చినట్లే... మరి ఒకే ఆధీనంలో ధరలు ఎలా ఉంటాయి.. అమ్మకాలు ఎలా ఉంటాయి.. బెల్ట్ షాపులు ఇంకెలా ఉంటాయి.. అనే ప్రశ్నలు ఉత్కంఠ రేపుతున్నాయి.

## సబ్ రిజిస్ట్రార్‌లు లేక.. సమస్యలు..!

(మొదటి పేజీ తరువాయి ) :

వారిని ఇక్కడ నియమించేందుకు ఉన్నతాధికారికి ఇష్టం లేదు. ఈ విషయంపై ఉన్నతాధికారిపై విమర్శలు వస్తున్నాయి. సబ్ రిజిస్ట్రార్‌లు కాకుండా సీనియర్ అసిస్టెంట్లతో పని కానిచ్చేందుకు చూస్తున్నారు. కానీ సీనియర్ అసిస్టెంట్‌లతో పని కావడం లేదు. ఆ విషయం అక్కడి డాక్యుమెంట్ రైటర్లు బహిరంగంగా చెబుతున్నారు. అంతేకాక ముఖ్యంగా డాక్యుమెంట్ల సంఖ్య తగ్గింది. ఇక ప్రతి పనికి కాలయాపన చేస్తున్నారు. అంతేకాక దళారుల ప్రమేయం అధికం అయింది. అయితే సదరు దళారులను మీడియా ప్రతినిధులుగా కవర్ చేస్తున్నారు. ఇలాంటి సమస్యలకు అక్కడ సబ్ రిజిస్ట్రార్లను నియమించకపోవడమే కారణమని డాక్యుమెంట్ రైటర్లు బహిరంగంగా చెబుతున్నారు. ఏది ఏమైనా ఉన్నతాధికారులు నిక్కచ్చిగా పనిచేయించాలనుకుంటే సబ్ రిజిస్ట్రార్‌లను నియమించడం పెద్ద పని కాదు. అందుకు అడ్మినిస్ట్రేటివ్ గ్రౌండ్స్, పనిష్మెంట్ ప్లేసెస్ తదితర అంశాలు ఎన్నో ఉన్నాయి. కానీ అధికారులు ఆ రెండు కార్యాలయాలకు సబ్ రిజిస్ట్రార్‌లు లేకుండా ఉంచడంపై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. తాజాగా నంద్యాల మున్సిపల్ మున్సిపాలిటీ పరిధిలోని స్థలాన్ని బేతంచెర్లలో ఎనీవేర్ ప్రాతిపదికన రిజిస్ట్రేషన్ చేయించడంపై తీవ్ర దుమారమే రేగుతుంది. ఇలా ఆ శాఖలో వివాదాలు రోజురోజుకు పెరుగతూనే ఉన్నాయి. కావున పరిష్కరించదగ్గ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

## పంచాయతీ కార్మికుడు మృతి

**హోళగుంద, అక్టోబర్20, ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన హోళగుందలోని మేజర్ గ్రామ పంచాయతీ నందు పనిచేసే కార్మికుడు అనారోగ్యం కారణంగా మృతి చెందినట్లు మేజర్ పంచాయతీ సర్పంచ్ చలువాది రంగమ్మ, తనయుడు పంపాపతి, పంచాయతీ కార్యదర్శి కార్యదర్శి రాజశేఖర్ గౌడ్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా మల్లికార్జున అనారోగ్యంతో బాధపడుతున్నాడని శనివారం రాత్రి మృతి చెందాడని వారు తెలిపారు. మట్టి ఖర్చుల కోసం రూ.5వేలు నగదును మృతుడి భార్యకు అందజేసి మల్లికార్జున భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

## స్వచ్ఛభారత్ కార్మికుల నూతన కమిటీ ఎన్నిక



**హాలహర్వి, అక్టోబర్20, ప్రభాతవార్త;** మండలంలోని ఆయా గ్రామాల్లో స్వచ్ఛభారత్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎమ్మార్పీఎస్ తాలూకా అధ్యక్షుడు కత్తి రామాంజనేయులు, మండల అధ్యక్షులు వీరేష ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛభారత్ కార్మికుల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ప్రేమరాజు, ఉపాధ్యక్షులు మాల రామంజిని, గౌరవాధ్యక్షులుగా సుంకప్ప, కోశాధికారిగా గోవిందుతో పాటు మరో 10 మంది సభ్యులను ఎన్నుకున్నారు. స్వచ్ఛభారత్ కార్మికులకు ప్రతినెలా వేతనం అందించాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఎమ్మార్పీఎస్ తాలూకా అధ్యక్షులు కత్తి రామాంజనేయులు, మండలాధ్యక్షుడు వీరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల కోసం ఉద్యమం చేస్తామన్నారు.

## జొన్న పంటను నాశనం చేసిన వారి పై చర్యలు తీసుకోవాలి

**- మాజీ జెడ్పీటీసీ మీనాక్షినాయుడు**



**ఆలూరు రూరల్, అక్టోబర్20, ప్రభాతవార్త:**

ఆలూరు మండలం మనేకుర్తి గ్రామానికి చెందిన అగ్రహారం ఎల్లమ్మకు చెందిన పచ్చటి జొన్న పంటను నాశనం చేసిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ మీనాక్షి నాయుడు, ఉచ్చురప్ప, రాష్ట్ర బీసీసెల్ అధికార ప్రతినిధి మనేకుర్తి రాజశేఖర్‌లు తెలిపారు. ఆదివారం మనేకుర్తి రాజశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల ఆత్మీయ విందుకు హాజరైన మనేకుర్తి గ్రామానికి చెందిన అగ్రహారం ఎల్లమ్మకు చెందిన 9.82 ఎకరాల్లో సాగుచేసిన జొన్న పంటను గడ్డి మందు పిచికారి చేసి నాశనం చేసిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, నష్టపోయిన బాధితురాలికి రూ.10వేలు ఆర్థిక సహాయం అందించి మహిళ రైతును ఆదుకునేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తామని తెలిపారు. వీరితోపాటు ఆలూరు, దేవనకొండ, హాలహర్వి మండలాల కన్వీనర్లు అశోక్, విజయ్‌భాస్కర్, సుధాకర్, ఎంపిటిసి రజిని, క్రిష్ణప్ప, వెంకటేష్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## కోలుకోలేక యువకుడు మృతి

**కొత్తపల్లి, అక్టోబర్ 20, ప్రభాతవార్త:**



కాలుజారిపడి గాయాలు అయి చికిత్స పొందుతూ కోలుకోలేక ఓ యువకుడు మృతిచెందిన సంఘటన కొత్తపల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. కొత్తపల్లి ఎస్ఐ కేశవ తెలిపిన వివరాల ప్రకారం కొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన గూడెం స్వాములు (22) నాలుగు రోజుల క్రితం ఇంటి ముందర కాలుజారిపడి గాయాలపాలయ్యారు. వెంటనే కుటుంబీకులు ఆత్మకూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ కోలుకోలేక శనివారం మృతి చెందాడు. మృతుడి భార్య సలోమావి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్న ట్లు ఎస్ఐ తెలిపారు.

## భక్తులతో కిటకిటలాడిన దేవరగట్టు

**హోళగుంద, అక్టోబర్20, ప్రభాతవార్త:**



రాష్ట్రంలోనే ఎంతో ప్రసిద్దిగాంచిన శ్రీ మాలమల్లేశ్వరస్వామి దేవాలయం దేవరగట్టు భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం సందర్భంగా మాలమల్లేశ్వరస్వామివారికి అభిషేకం, బిల్వార్చన, బండారు అర్చన, కుంకుమార్చన, ఆకుపూజా, మహా మంగళహారతులను చేపట్టినట్లు అర్చకులు మల్లయ్యస్వామి, మహేష్ స్వామి తెలిపారు. భక్తులు కుంకుమ, బండారు అంటిస్తూ పైకి ఎక్కారు. వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ తరుపున అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

## సభ్యత్వ నమోదు మన భవిషత్తు కు గ్యారెంటీ

**కోవెలకుంట్ల, అక్టోబరు 20,ప్రభాతవార్త**



కతెలుగు వాడిగా పార్టీ సభ్యత్వ నమోదు మన బావితరాల మన భవిషత్తు ఎంతో గ్యారెంటీ ఉంటుందని రాష్ట్ర తెలుగు దేశం పార్టీ కార్యదర్శి గడ్డం రామకృష్ణారెడ్డి అన్నారు. అదివారము సాయంత్రము అయన కోవెలకుంట్లఓ విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ పార్టీకి లేని క్యాడరు ఒక్క తెలుగు దేశం పార్టీ ఉందని చెప్పారు. అదికారము ఉన్న లేక పోయిన కార్యకర్తలు వెన న్నంటి ఉంటారని చెప్పారు. అందుకు ఏ పార్టీ లేని సభ్యత్వం తెలుగు దేశంపార్టీకి ఉందని చెప్పారు. అందుకు పార్టీ సభ్యత్వం ప్రతి ఒక్కరు పుచ్చుకోవాలని చెప్పారు. కేవలము రూ 100చెల్లించి పార్టీ సభ్యత్వం తీసుకోవాలని కోరారు. దీని వల్ల ఎంతో ఉపయోగాలు ఉన్నాయని చెప్పారు. మనము అనుకోని విదముగా ఏదో ఒకటి జరిగితే పార్టీ రూ 2లక్షల నుండి రూ 5లక్షల వరకు భీమా వర్తింప చేస్తుందని చెప్పారు.విది వక్రీకరిస్తే చివరకు దహణ సంస్కారాలు కూడా పార్టీ తరుపున నిర్వహిస్తారని చెప్పారు.అందుకు రూ 10000 పొంద వచ్చునని చెప్పారు. అందు వల్ల ప్రతి ఒక్కరు తక్షణమే పార్టీ పభ్యత్వం తీసుకోవాలని కోరారు.

## వంట మనిషి వాచ్‌మెన్ పోస్టుల దరఖాస్తు దారులు నేడు హాజరుకావాలి

**బనగానపల్లె, అక్టోబర్20, ప్రభాతవార్త:** పట్టణంలోని కస్తూర్బా పాఠశాల నందు ఖాళీగా ఉన్న వంట మనిషి, వాచ్ ఉమెన్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు నంద్యాలలోని సెయింట్ జోసఫ్ ఉన్నత పాఠశాలలో సోమవారం హాజరుకావాలని బనగానపల్లె మండల ఎంఈవో-1 స్వరూప, ఎంఈవో-2 ఎం.శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో ఖాళీగా ఉన్న వంట మనిషి(హెడ్ కుక్) మరియు డే వాచ్ ఉమెన్, నైట్ వాచ్ ఉమెన్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులందరూ సోమవారం ఉదయం 9గంటలకు నంద్యాల డేనియల్‌పురంలోని సెయింట్ జోసఫ్ ఉన్నత పాఠశాల నందు తమ యొక్క ఒరిజినల్ ఆధార్‌కార్డు, రెసిడెంట్ సర్టిఫికెట్, కులధృవీకరణ పత్రం, విద్యార్హతకు సంబంధించిన పత్రాలు తీసుకుని హాజరుకావాలని వారు తెలిపారు. అట్లు హాజరుకాని అభ ్యర్థుల దరఖాస్తులు తిరస్కరించబడునని వారు తెలియజేశారు.

## ఈరన్న దేవాలయం కోసం రూ.15వేలు విరాళం

**హోళగుంద, అక్టోబర్20, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన హోళగుందలోని ఈరన్న స్వామి దేవాలయం కోసం ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి రూ.15వేలను విరాళంగా ఆదివారం అందించినట్లు ఈరన్న స్వామి ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విరూపాక్షి మాట్లాడుతూ దేవాలయాల కోసం, మసీదుల కోసం, చర్చిల కోసం, పేద ప్రజలకు పెళ్లిళ్ల కోసం తన వంతు సహాయం అందిస్తునే ఉంటానని ఆయన తెలిపారు. మన సంపదలో కొంత సహాయం చేస్తే మనకు కూడా బాగుంటుందని ఆయన తెలియజేశారు. అలాగే ఇలాంటి సహాయ కార్యక్రమాలు చేపట్టడం వల్ల తనకు ఎంతో సంతోషంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## పల్లెలకు తిరిగి పూర్వవైభవము వచ్చింది



**కోవెలకుంట్ల, అక్టోబరు 20,ప్రభాతవార్త**

పల్లె పండుగలతో పల్లె సీమలకు తిరిగి పూర్వవైభవము వచ్చిందని యస్ఎ గఫూర్,మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ గడ్డంనాగేశ్వరరెడ్డి మురళి గుండయ్య, ,కుళాయి,వాసగిరి నాగేంద్ర,లు అన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో బాగంగా చివరి రోజున కోవెలకుంట్ల పట్టణంలో నిర్వహించారు. సాయినగరు, సుంకులమ్మ వీది,సంతపేటల్లో సిసి రోడ్డుకు భూమి పూజ చేశారు.ఈసందర్బబుముగా వారు మాట్లాడుతూ గత ప్రభుత ్వం హాయంలో గ్రామాలు పూర్తిగా అబివృద్ది లేక వెనుక బడి పోయాయని కేవలము 5సంవత ్సరాలకే 50 ఏళ్లు వెనుకకు వెల్లాయని చెప్పారు.పల్లెసీమలో కళ కళాడాలంటే ఒక్క తెలుగు దేశం ప్రభుత్వంనకే సాద్యమని చెప్పారు.

## కొలిమిగుండ్లలో పల్లె పండుగ కార్యక్రమం



**కొలిమిగుండ్ల, అక్టోబర్20, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని జ్వాల క్లాంపెక్స్ పక్కన ఉన్న రోడ్డుకు ఆదివారం భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొలిమిగుండ్ల మండల టీడీపీ అధ ్యక్షులు మూలే రామేశ్వరరెడ్డి మరియు కొలిమిగుండ్ల గ్రామ టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో సీసీ రోడ్డుకు భూమిపూజ నిర్వహించారు. కొలిమిగుండ్ల గ్రామంలో రహదారుల నిర్మాణానికి రూ.40లక్షల నిధులు మంజూరైనట్లు మండల టీడీపీ అధ్యక్షులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలికి నాగేశ్వరరెడ్డి, అందె రాము, బిజ్జం భాస్కర్‌రెడ్డి, బొట్టు స్వామి, డిష్ గోపాల్, ఉలువల ప్రసాద్ తదితర గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కప్పట్రాళ్ల ఫారెస్ట్‌లో ఎటువంటి యురేనియం తవ్వకాలు జరగడం లేదు



**దేవనకొండ,అక్టోబరు 20,ప్రభాతవార్త**

మండల పరిధిలోని కప్పట్రాళ్ల ఫారెస్ట్‌లో ఎటువంటి యురేనియం తవ్వకాలు జరగడంలేదని ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఎస్ రామచంద్రుడు తెలిపారు. కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్ నందు యురేనియం తవ్వకాలపై జరుగుతున్న ప్రచారంపై అటవీశాఖ సిబ్బంది తరపున కప్పట్రాళ్ల గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రిజర్వు ఫారెస్ట్ నందు ఎటువంటి తవ్వకాలు జరగడం లేదని ప్రజలు ఆందోళన చెందాల్సి న పనిలేదన్నారు. ఈ అవగాహనలో బి రవికుమార్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మరియు పత్తికొండ సెక్షన్ అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

## యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామిని దర్శించుకున్న ఏపీఈఆర్‌సీ చైర్మన్ జస్టిస్ నాగార్జునరెడ్డి



**బనగానపల్లెరూరల్, అక్టోబర్20, ప్రభాతవార్త:**

బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి అమ్మవార్లను ఏపీఈఆర్‌సీ చైర్మన్ జస్టిస్ నాగార్జునరెడ్డి దంపతులు ఆదివారం దర్శించుకున్నారు. ముందుగా వారు ఆలయానికి చేరుకోగానే యాగంటిపల్లె ఉపసర్పంచ్ బండి మౌలీశ్వరరెడ్డి, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి బి.చంద్రుడు, ఆలయ అర్చకులు, సిబ్బంది ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జస్టిస్ నాగార్జునరెడ్డి దంపతులచే ఆలయ అర్చకులు శ్రీ స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహింపజేశారు. తదనంతరం నందిమండపంలో పూలమాలలు, శాలువతో సత్కరించి స్వామివారి జ్ఞాపికతోపాటు తీర్థప్రసాదాలను అందించి వేద ఆశీర్వచనాలు పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, లోకనాథ్ శర్మ, దేవుడు, రాఘవేంద్ర శర్మ, ఆలయ సిబ్బంది రమేష్ బాబు, ప్రసాద్, టీడీపీ పట్టణ అధ్యక్షులు దూదేకుల ఖాసీంబాబు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుపేటలో పల్లెపండుగ కార్యక్రమం



**బనగానపల్లెరూరల్, అక్టోబర్20, ప్రభాతవార్త:** తేదేపా జాతీయ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పల్లెపండుగ కార్యక్రమాన్ని పట్టణంలోని తెలుగుపేటలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం బంగారమ్మ రెసిడెన్సి సీసీ రోడ్డుకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎంపిటిసి జక్కు కిట్టన్న, జక్కు సురేష్, జక్కు రామాంజి, మామిళ్ల శ్రీను, సుబ్బన్న, సుబ్రహ్మణ్యం, చిన్న పుల్లయ్య, హరి, వార్డుమెంబర్ అరుణ, ప్రభుత్వ అధికారులు ఏపీవో, పంచాయతీ సెక్రటరీ, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పొట్టేళ్ల, కోళ్ల ఫారంగా మారిన యస్‌యస్ ట్యాంకు




**నంద్యాల, అక్టోబర్, 20,ప్రభాతవార్తప్రతినిధి**







జనమము మంచి నీటి అవసరాల కోసం ప్రభుత్వం కోట్లు ఖర్చు చేసి యస్‌యస్ ట్యాంకునపు నిర్మాణము చేపట్టితో కొంద తమ స్వార్ధము కోసం దానినిపొట్టేళ్ల, కోళ ్లఫారాలుగా మార్చారు. పూర్తి వివరాలోకి వెళ్లితే నంద్యాల పట్టణ ప్రజల మంఇచి నీటి అవసరాలను తీర్చడానికి ప్రభుత్వం కోట్లు ఖర్చు చేసి యస్‌యస్ ట్యాంకు ఏర్పాటు చేసింది. నంద్యాల పట్టణ శివారుల్లో మహానందిరస్తాలో యస ్ యస్ ట్యాంకు నిర్మాణము దాదాపు 40సెంట్లలో పంపు హౌస్ ఏర్పాటు చేశారు. పంపు హౌస్ సమీపములో మున్సపాల్టి అనుమ తులు లేకుండా తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేసుకుని కోళ్ల పొట్టేళ్ల వ్యాపారము కొనసాగిస్తున్నారు. నిబందన ప్రకారము మున్సపాల్టి అనుమతి తీసుకోవాలి కాని ఎవరి అనుమతి లేకుండా ఇక్కడ యద్దేశ్చగా వ్యాపారులు సాగిస్తున్నారు. పంపు హౌస్‌లో కోళ్లు పొట్టేల్లు, పావురాలు, వాటికి సంబందించి దానా విక్రయాలు జరుగుతున్నాయి. పంప్ హౌస్‌లో ప్రతి రోజు ఫిఫ్టుల ప్రకరాము సిబ్బంది పని చేసా ్తరు అక్కడ ఇంత జరుగుతున్న విషయాము వారికి ఎందుకు తెలియడము లేదనేది ఇక్కడ అంతు చిక్కని ప్రశ్ని ప్రజల తాగు నీటి అవసరాలకు ఉపయోగపడే ఈ ట్యాంకును ఇంజనీర్లు, డిప్యుటి ఇంజనీర్లు ఎందుకు తనికీ చేయ్యడమేలేదు. మున్సపాల్టి స్థలాలే కబ్జా అవుతున్న చూసి చేనట్టు వ్యవహిరించే వారికి ఇది పెద్ద లెక్కలోకి రాదేమో ఇప్పటికైన మున్సపాల్టి అదికారులు ఈ ట్యాంకు కాస్త చెక్ చేస్తే బాగుటుందని ప్రజలు కోరుతున్నారు.

## చెన్నకేశవ స్వామి దేవాలయానికి రూ.1లక్ష విరాళం

**దేవనకొండ,అక్టోబరు 20,ప్రభాతవార్త**



మండల కేంద్రంలో వెలసిన శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయానికి అనంతపురం జిల్లాలో పనిచేస్తున్న డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు రూ.1లక్ష విరాళం అందచేశారు. రూ.1లక్ష చెక్కును దేవాలయ నిర్వాహకులు యం వేణు మహారాజు,జడ్పిటిసి కిట్టు,టీచర్ రంగస్వామిలకు అందచేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ముమ్ముందు కూడా చెన్నకేశవ దేవాలయ అభివృద్ధికి తనవంతు సహాయ,సహకారాలు అందిస్తానని తెలిపారు. అనంతరం డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లును సన్మానించి ప్రత్యేక పూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు నరసరావు,మునిరంగడు,అబ్రహం,బలరాముడు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమం



**బనగానపల్లె, అక్టోబర్20, ప్రభాతవార్త:** మండలంలోని యాగంటిపల్లె, తమ్మడపల్లె, బనగానపల్లె గ్రామాల్లో రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆదేశాల మేరకు పల్లె పండుగ కార్యక్రమాన్ని అధికారులు, టీడీపీ నాయకులు ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎంపిడివో బి.వి.రమణ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో అధికారులు, నాయకులతో కలిసి నూతన సీసీ రోడ్లకు, డ్రైనేజీకి భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో బి.వి.రమణ, ఈవోఆర్డీ సతీష్ కుమార్‌రెడ్డిలు మాట్లాడుతూ యాగంటిపల్లె గ్రామంలో రూ.20లక్షలతో చేపట్టబోయే డ్రైనేజీ, సీసీ రోడ్లకు, తమ్మడపల్లె గ్రామంలో రూ.10లక్షలతో చేపట్టబోయే సీసీరోడు ్డకు, బనగానపల్లె గ్రామంలో బంగారమ్మ తోట, కరీంబాగ్, ఎన్‌జీవోఎస్ కాలనీలో వృద్ధాశ్రమం ఏరియా నందు రూ.70లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు వంటి అభివృద్ధి పనులకు భూమి పూజ చేశామన్నారు. ఈ కార్య క్రమం ద్వారా సీసీ రోడ్ల నిర్మాణానికి, గ్రామాల అభివృద్ధి కి, గ్రామ ప్రజల మధ్య పరస్పర సంబంధాలను పెంపొందించ డానికి, గ్రామాల్లో మౌలిక వసతులను మెరుగుపరిచి ఉపాధి హామీ నిధులతో గ్రామాల్లో కొంతమేర అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. దీని వల్ల గ్రామాల్లో నీటి రవాణా, వ్యవసాయం వంటి రంగాల్లో మెరుగుదల ఉంటుందని తద్వారా గ్రామీణాభివృద్ధికి అవకాశం ఉందని తెలిపారు. ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం ద్వారా గ్రామాల్లో ఆర్థికాభివృద్ధికి అవకాశం ఉందన్నారు. గ్రామాల్లో అభివృద్ధే ధ్యేయ్యంగా ప్రభుత్వం పల్లెపండుగ కార్యక్రమం నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ బురానుద్దీన్, యాగంటిపల్లె గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు బండి మౌలీశ్వరరెడ్డి, సోమన్నగారి మహేశ్వరరెడ్డి, ఎస్.వెంకటేశ్వరరెడ్డి, బోయ సాధు, బండి సంతోష్‌రెడ్డి, యామ వెంకటసుబ్బారెడ్డి, పంచాయతీ సెక్రటరీ శకుంతల, తమ్మడపల్లె గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు మనోహర్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, రామకృష్ణ, మధు సూదన్‌రెడ్డి, శేఖర్, సర్పంచ్ వెంకట్రామిరెడ్డి, పంచాయతీ సెక్రటరీ లక్ష్మినారాయణ, పంచాయతీరాజ్ ఏఈ రమణ, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో రేష్మా, ఎన్ఆర్ఈజీఎస్ ఈసీ మగ్బుల్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డుమెంబర్లు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆదివారం పాఠశాలలు నడపడంపై అడ్డుకున్న విద్యార్థి సంఘాలు



**నందికొట్కూరు, అక్టోబర్ 20, ప్రభాతవార్త:** సెలవు దినాలు అయిన ఆదివారం మరియు ఇతర పండుగల సెలవులలో సైతం పట్టణంలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలు తరగతులు నిర్వహిస్తున్నాయని వీటిపై సంభంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆంధ్ర విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలల వద్దకు వెళ్ళి విద్యార్థులను బయటికి పంపారు. ఈ సంధర్భంగా ఏవిఎస్ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, నియోజకవర్గం కన్వీనర్ మహేష్ మాట్లాడుతు ప్రభుత్వ నిభంధనలకు విరుద్దంగా పాఠశాలలు నడుస్తున్నాయని గతంలో అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఇప్పటికైన స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏవిఎస్ నాయకులు ఉదయ్, అభి తదితరులు పాల్గొన్నారు.

# పాములపాడు మద్యం దుకాణం తనిఖీ

**పాములపాడు, అక్టోబర్ 20, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పాములపాడులో ఏర్పాటు చేసిన మద్యం దుకాణాన్ని ఆదివారం ఆత్మకూరు ఎక్సైజ్ సిఐ కిశోర్‌కుమార్ తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం రహదారికి సమీపంలో మద్యం దుకాణం ఉండరాదని ఈమేరకు మద్యం దుకాణాన్ని మార్చేందుకు స్థల పరిశీలన చేపట్టినట్లు పేర్కొన్నారు. నూతన మద్యం పాలసీ అమలులో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈయన వెంట ఎక్సైజ్ సిబ్బంది ఉన్నారు.

# చేతివృత్తిదారులకు సబ్సీడీ రుణాలు ఇవ్వాలి

**పత్తికొండ, అక్టోబరు 20, ప్రభాతవార్త**

బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ కార్పొరేషన్‌ల ద్వారా చేతివృత్తిదారులకు సబ్సీడీ రుణాలు ఇవ్వాలని జిల్లా చేతివృత్తిదారుల సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం కారన్న డిమాండ్ చేశారు. చేతివృత్తిదారుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఈ నెల 22న సంక్షేమ గ్రామ భవన్‌ల ఎదుట జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం సూపర్‌సిక్స్ వాగ్దానాలను అమలు చేస్తామని అధికారంలోకి వచ్చి 100రోజులు గడిచినప్పటికీ ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడానికి అవసరమైన కార్యచరణను అమలు చేయడానికి పూనుకోవడం లేదని కేవలం గత ప్రభుత్వం అమలు చేసిన పెన్షన్లు మాత్రమే ఇస్తున్నారన్నారు. ఈ ప్రభుత్వమైనా చేతివృత్తిదారులను ఆర్థికంగా రుణాలు ఇచ్చి ఆదుకోవాలని ప్రధానంగా 50సం॥లు నిండిన చేతివృత్తిదారులకు, పేదలకు తక్షణమే పెన్షన్ ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల 11న జరిగే ధర్నా కార్యక్రమంలో చేతివృత్తిదారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# వైద్య ఖర్చులకు రూ.10వేలు ఆర్థిక సాయం

**:- ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి**



**చిప్పగిరి, అక్టోబరు 20, ప్రభాతవార్త :**

ఆలూరుకు చెందిన సాక్షి రిపోర్టర్ సాబ్‌జాన్ అనారోగ్యంతో కర్నూలు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి ఆదివారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి చికిత్స నిమిత్తం వైద్య ఖర్చులకు రూ.10వేలు ఆర్థిక సహాయం అందచేశారు. సాక్షి రిపోర్టర్ సాబ్‌జాన్ ఆరోగ్య పరిస్థితులను డాక్టర్లను అడిగి మంచి వైద్యం అందించాలని డాక్టర్లను ఎమ్మెల్యే కోరినట్లు తెలిపారు. ఎమ్మెల్యే దాతృత్వంపై ఆలూరు నియోజకవర్గంలోని విలేకర్లు హర్షం వ్యక్తం చేస్తూ ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే విరుపాక్షికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమె ్మల్యే సోదరుడు వెంకటేష్, ఆలూరు కోకన్వీనర్ వీరేష్, ఆలూరు ఎంపిపి జెట్టప్ప, వీరేష్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్లెల ప్రగతికి చంద్రబాబు బాటలు



**తుగ్గలి, అక్టోబరు 20, ప్రభాతవార్త**

పల్లెల ప్రగతికి సిఎం చంద్రబాబు నేతృత్వంలో బాటలు వేస్తున్నారని స్థానిక టిడిపి పార్టీ నాయకుదు అప్ప వేణు, మండల అధ్యక్షుదు తిరుపాల్‌నాయుడు, నీలా ప్రసాద్‌లు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఉప్పర్లపల్లి గ్రామంలో పల్లెపండుగ వారోత్సవాల్లో భాగంగా భూమిపూజలు చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ పాలనలో గ్రామాల అభివృద్ధి కనుమరుగైపోయాయని అన్నారు. గ్రామాలలో మౌలిక వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడ్డారని, గత పాలకులు గ్రామాల అభివృద్ధిని మరిచి దోచుకోవడం, దాచుకోవడమే ధ్యేయంగా పనిచేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు గ్రామాల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. ఎన్నికల హామీ మేరకు సామాజిక పించన్లను పెంచి అందిస్తున్నారని గుర్తుచేశారు. మిగిలిన హామీలను కూడా త్వరలో అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ హేమసుందర్, ఈసి ప్రదీప్‌కుమార్, పంచాయతీ సెక్రటరీ నాగేంద్ర నాయక్, ఉపాధ్యక్షుదు వెంకట్రాముదుచౌదరి, ప్రతాప్ యాదవ్, చాంద్ భాష, మైరాముదు, స్థానిక టిడిపి నాయకులు నీలా మనోహర్, శ్రీనివాసులు, టైలర్ మద్దిలేటి, ఫీల్డ్ అసిస్టెంట్ విశ్వనాథ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# రక్తం ఓ నెగిటివ్‌కి అడ్డా లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్

**- రక్తదానం చేసి చిన్నారి ప్రాణాలు కాపాడిన లెజెండ్ ఆర్గనైజేషన్**



**చిప్పగిరి, అక్టోబరు 20, ప్రభాతవార్త**

రక్తం ఓ నెగిటివ్‌కు అడ్డా లెజెండ్ ఆర్గనైజేషన్ అని బ్లడ్ బ్యాంక్ ఆర్గనైజింగ్ అధ్యక్షుదు రంజాన్ పేర్కొన్నారు. ఆదివారం గుంతకల్లు పట్టణంలోని ఆర్‌టి హాస్పిటల్ నందు 29రోజుల చిన్నారికి అరుదైన రక్తం ఓ నెగిటివ్ రక్తం అవసరం కాగా గుంతకల్లు లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుదు రంజాన్‌ను సంప్రదించగా రక్తదాత అరుదైన రక్తం ఓ నెగిటివ్ జియో ఇంజనీర్ (ఓఅండ్ఎం) పల్లె మనోజ్‌కుమార్‌రెడ్డికి సమాచారం ఇవ్వగా అతను వెంటనే స్పందించి గోపి బ్లడ్ బ్యాంక్‌కి వచ్చి రక్తదానం చేశాడు. సకాలంలో స్పందించి రక్తదాత మనోజ్ కుమార్‌రెడ్డికి నిండు ఆయురారోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా లెజెండ్ టీం కోరుకుంటున్నామని లెజెండ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుదు రంజాన్ ఆదివారం చిప్పగిరిలో ప్రభాతవార్తతో పేర్కొన్నారు. మనోజ్‌కుమార్‌రెడ్డి రక్తదానం చేశాడు రక్తదానంలో పాల్గొన్న టిప్పు సుల్తాన్, కమిటీ మహమ్మద్, గౌస్‌లు పాల్గొన్నారు. ఆర్‌టి హాస్పిటల్ డాక్టర్లు రక్తదాతకు కృతజ్ఞ తలు తెలియజేశారు.

# పల్లెపండుగతో గ్రామాలకు మహర్దశ

**- బొమ్మిరెడ్డిపల్లి, ఎస్.బోయినపల్లి, రత్నాపల్లి గ్రామాల్లో పల్లెపండుగ-పంచాయతీ వారోత్సవాలు..**



**వెల్దుర్తి, అక్టోబర్20, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణాత్మకంగా చేపట్టిన పల్లెపండుగ-పంచాయతీ వారోత్స వాలతో గ్రామాలకు మహర్దశ వచ్చిందని జిల్లాతెదేపా నాయకులు యం.సుబ్బరాయుడు, మండల నాయకులు ఎస్.బోయినపల్లి ఎస్.కాంతారెడ్డి, పుల్లగుమ్మి నాగేశ్వరరెడ్డిలు అన్నారు. మండలంలోని బొమ్మిరెడ్డిపల్లిలో ఆదివారం పల్లెపండుగ-పంచాయతీ వారోత్స వాల్లో భాగంగా జిల్లాతెదేపా నాయకులు యం.సుబ్బరాయుడు, మాజీ ఎంపిపి శైలజ ఆధ్వర్యంలో గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి అధికారులు, తెదేపా నాయకులతో కలిసి సుబ్బరాయుడు భూమి పూజ చేశారు. అనంతరం ఎస్.బోయినపల్లి గ్రామంలో గ్రామపెద్దలు, మండల తెదేపా నాయకులు యన్.కాంతారెడ్డి ఆధ్వర్యంలో గోకులం షెడ్డుకు, సిసి రోడ్ల నిర్మాణానికి జిల్లా తెదేపా నాయకులు యం.సుబ్బరాయుడు, పుల్లగుమి ్మ నాగేశ్వరరెడ్డి, మండల అధికారులతో కలిసి భూమి పూజ చేశారు. అదేవిధంగా రత్నాపల్లి గ్రామంలో నాయకులు క్రిష్ణారెడ్డి, ఆనంద్‌రెడ్డిల ఆధ్వర్యంలో పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా సిసిరోడ్లకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాతెదేపా నాయకులు యం.సుబ్బరాయుడు, మండల నాయకులు ఎస్.బోయినపల్లి ఎస్.కాంతారెడ్డి, పుల్లగుమ్మి నాగేశ్వరరెడ్డి, రత్నాపల్లి క్రిష్ణారెడ్డి, ఆనంద్‌రెడ్డి, ఎంపిడిఓ సుహాసినమ్మ, పిఆర్ ఏఇ మల్లికార్జున, ఇఓఆర్డీ రవికిశోర్, ఏపిఓ లక్ష్మన్న, తెదేపా నాయకులు యం.రామాంజనేయులు, కళ్యాణ్, కోదండపాణి, యల్.నగరం మహిధర్‌రెడ్డి, కార్యకర్తలు, సచివాలయం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పల్లెపండుగతో పల్లెల్లో ప్రగతి..



**దేవనకొండ, అక్టోబరు 20, ప్రభాతవార్త**

పల్లెపండుగతో పల్లెల్లో ప్రగతి సాధ్యమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి కప్పట్రాళ్ల బొజ్జమ్మ, మాజీ ఎంపిపి రామచంద్రనాయుడులు అన్నారు. పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని జిల్లెడుబుడకల గ్రామ పంచాయతీలో సిసిరోడ్డు పనులకు మరియు గోకులం షెడ్డు నిర్మాణంకు భూమిపూజ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన స్వల్ప కాలంలోనే గ్రామస్వరాజ్యమే ధ్యేయంగా సిఎం నారా చంద్రబాబునాయుడు గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయిస్తూ పల్లెల ప్రగతికి బాటలు వేస్తున్నారన్నారు. గత వైసిపి ప్రభుత్వం పల్లెల అభివృద్ధిని విస్మరించిందని వారు విమర్శించారు. ప్రభుత్వం మంజూరు చేసిన పథకాలను లబ్దిదారులు సద్వినియోగం చేసుకుని జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# కొత్తపల్లి మండలంలో బగ్గుమంటున్న టిడిపి వర్గా విబేదాలు



**: నియోజకవర్గంలో ఇద్దరు ముఖ్య నేతల వర్గాల మధ్య రాజకీయాలు**
**: మధ్యలో నలుగుతున్న అధికారులు, నాయకులు, కార్యకర్తలు**

**ఆత్మకూరు, అక్టోబర్20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఇస్తూ సంవత్సరాల తరబడి టిడిపి కోసం పనిచేస్తున్న నేతలను పక్కన పెట్టి అధికారుల ముందు సీనియర్ నాయకులమని గౌరవం లేకుండా పోతుందనే విషయాన్ని దృష్టిలో ఉంచుకోని నేటికి టిడిపి పార్టీలో వర్గ విబేదాలు భగ్గుమంటునే ఉన్నాయి. శనివారం నందికొట్కూరు నియోజకవర్గం కొత్తపల్లి మండల కేంద్రంలో గుమ్మడాపురం గ్రామంలో జరిగిన పల్లె పండుగ కార్యక్రమంలో సీనియరులను పిలువ కుండా ఎలా కార్యక్రమాలు జరుపుతారని ఓ ప్రజాప్రతినిధి వర్గానికి చెందిన నాయకులు అడ్డుకున్నారు. మరో ప్రజాప్రతినిదికి చెందిన వర్గీయులు ఏ పార్టీ అధికారంలోఉంటే పార్టీలో రంగులు మారే నాయకులు మీరంటూ ఒక్కరిపై ఒక్కరు విమర్శలు చేసుకున్న సంఘటన మండలంలో సంచలనంగా మారింది. రాష్ట్రంలో ఎన్‌డిఏ కూటమి 100రోజుల పరిపాలన పూర్తి చేసుకున్న నేపధ్యంలోనే గ్రామీణ ప్రాంతాలలో ఆ నియోజకవర్గంలో ఇద్దరి నేతల మద్య కార్యకర్తలు, నాయకులు, అధికారులు నలుగుతున్న తీరుపై ఆ ప్రజాప్రతినిధులు సమన్వయంతో రాజకీయాలు కొనసాగించాల్సి ఉంది. ఇది ఇలాగే కొనసాగిస్తే రాబోయో రోజులలో మరో ఫ్యాక్షన్ మండలంగా కొత్తపల్లి గుర్తింపు రాబోతుందని రాజకీయ నాయకులు, విశ్లేషకులు, మేదావులు చర్చించుకుంటున్నారు.

# పూర్వపు విద్యారుథల ఆత్మీయ సమ్మేళనం



**చాగలమర్రి, అక్టోబర్ 20, ప్రభాతవార్త:** మండలంలోని ముత్యాలపాడదు ఎన్‌పీజి ఉన్నత పాఠశాలలో చదివిన 1997-98 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. కర్నూలు, కడప, అనంతపురం, హైదరాబాద్, చెన్నై, బెంగుళూరుతదితర ప్రాంతాల్లో స్థిరపడిన 40 మంది పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు. 26 సంవత్సరాలఅనంతరం కలుసుకోవడంతో వారి ఆనందానికి అవదులు లేకుండా పోయాయి. అలనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. పూర్వపు ఉపాధ్యాయులు హెచ్.ఎం.నళినీ, భరత్‌భూషణ్, సంగీతారాణి, శాంతకుమారి, డేవిడ్, దివాకర్, జ్ఞానమణి, లారెన్స్, చంద్రకళ, మహానందప్పలను శాలువ కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించి మెమెంటోలు అందజేశారు. అనంతరం దివంగతులైన ఉపాధ్యాయులకు ఘనంగా నివాళీలు అర్పించారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.

# ముగిసిన పల్లెపండుగ పంచాయతీ వారోత్సవాలు



**:- పలు అభివృద్ధి పనులకు భూమిపూజ**
**:- పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి**
**:- టిడిపి నేత నరవ రమాకాంత్‌రెడ్డి**

**పెద్దకడుబూరు, అక్టోబరు 20, ప్రభాతవార్త :** పంచాయతీరాజ్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లెపండుగ పంచాయతీ వారోత్సవాలు ఈ నెల 14వ తేదీన మొదలై ఆదివారం ముగిశాయి. అన్ని గ్రామ పంచాయతీల్లో సిసిరోడ్లు, డ్రైనేజీలు, మట్టిరోడ్లకు భూమిపూజలు చేశారు. చివరిరోజు మండల పరిధిలో దొడ్డిమేకల, హెచ్ మురవని, కంబదహాల్ గ్రామాల్లో పల్లెపండుగ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి, మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్నలు నూతనంగా చేపట్టే పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చేసేందుకు సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌లు ప్రత్యేక చొరవ తీసుకుని రాష్ట్రవ్యాప్తంగా దాదాపు రూ.4,500ల కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారన్నారు. డిసెంబరు నాటికల్లా పంచాయతీల్లో పనులు ముగించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు ఏసేపు, దొడ్డిమేకల టిడిపి నాయకులు ప్రతాప్‌రెడ్డి, నరసింహరెడ్డి, అయ్యప్ప, గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్, హెచ్ మురవని టిడిపి నాయకులు సత్య, రామలింగడు, నరసయ్య, అంజినయ్య, జయన్న, శివ, కంబదహాల్ టిడిపి నాయకులు మల్దకల్ మురళీకృష్ణ, కంపాడు మునెప్ప తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయునికి.. ఆలూరు ఎంపిపి ఔదార్యం..!

**ఆలూరు, అక్టోబరు 20, ప్రభాతవార్త**

ఆలూరు రూరల్ పాత్రికేయుదు సాబ్‌జాన్‌కు ఆలూరు ఎంపిపి జెట్టెప్ప గారి రంగమ్మ రూ.10వేలు ఆర్థిక సహాయం అందచేశారు. ఆదివారం కర్నూలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రిపోర్టర్ సాబ్‌జాన్‌ను వారు పరామర్శించి ఎంపిపి తనయుదు లాయర్ జెట్టెప్ప గారి వీరేష్ వారి కుటుంబ సభ్యులకు నగదును అందచేసి సాబ్‌జాన్ ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్ల దగ్గర అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే కోలుకుని మంచి ఆరోగ్యవంతుడిగా తిరిగి మనముందుకు వస్తాడని సాబ్ జాన్ కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని అందించారు. ఈయనతో పాటు ఆలూరు నియోజకవర్గ వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




**WANTED**

A.P. Transco, uppalapadu, 220 KV sws, sub-station నందు ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన పని చేయుటకు కింద "కనబరిచిన workers కావలెను.
Highly skilled - Qua - Diploma (Electrical)
SC-1, OC-1 , BC-D -1, BC-E-1
Skilled- Qua- ITI - Electrical
OC-1, BC.D-1, BC-E-1, BC-A (W) 1
un-skilled, Qua. SSC pass
oc(w) 1, BC-B -1, OC-1
Age-18 To 35 years Below.

పై తెలిపిన post లకు shift duties చేయుటకు అభ్యర్థులు కావలెను. అర్హత వున్నవారు 15 రోజులలోపు తమ Bio data ను ఈ క్రింది చిరునామాకు పంపగలరు.

The circle inspector,
A.P.T.S Office of the SE/operation)
A.P.S.P.D.C.L/Kurnool-518003.AP.

G. భాస్కర్ రెడ్డి, కాంట్రాక్టర్
సెల్ : 9703732540



**IN THE COURT OF THE HON'BLE I ADDL. DISTRICT JUDGE, ANANTAPURAMU**
**O.S.No: 73/2016**

Between :
G.Lakshmi Devi & Others ...Plaintiffs
AND
G.Thippanna and Others ...Defendants

**SUMMONS TO THE DEFENDANTS No.26, 27 & 28.**

TO:
1.M.Ramanji, S/o. Late Sanjanna, Aged about 40 Years, Hindu, R/o. Beldona Village, Chippagiri Mandal, Kurnool District. (D-26)
2. M.Bhaskar, S/o. Late Sanjanna, Aged about 35 Years, Hindu, R/o.Beldona Village, Chippagiri Mandal, Kurnool District. (D-27)
3. Bheema Lingamma, W/o. Govindu, Aged about 42 Years, Hindu, R/o. Maddikera Agraharam Village, Maddikera Mandal, Kurnool District. (D-28)

పైన తెలిపిన దావాలో మీ హాజరు నిమిత్తము కోర్టు వారు 01-11-2024వ తేదీన వాయిదా వేసినారు. ఈ విషయము మీకు తెలియజేయుటకు పేపర్ పబ్లికేషన్ ద్వారా ఈ నోటీసు కోర్టు ఉత్తర్వుల మేరకు జారీ చేయడమైనది. కావున 01-11-2024వ తేదీన ఉదయం 10.30 గంటలకు పైన తెలిపిన కోర్టులో మీరు స్వతహాగా కానీ లేదా వకీలు ద్వారా కానీ హాజరయ్యి మీరు అభ్యంతరములు తెలియపర్చుకోవలెను. లేని యెడల సదరు దావాను కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించెదరని తెలియజేయడమైనది.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

ఇట్లు, శ్రీ పి.గురుప్రసాద్,
శ్రీ ఎం.నాగశ్యామ్ కిరణ్,
అడ్వకేట్స్, అనంతపురం

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం : వీరభద్ర గౌడ్



**హోళగుంద, అక్టోబర్20, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ వీరభద్ర గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన హోళగుందలో దాదాపు రూ.50లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు భూమిపూజ చేసి ప్రారంభించారు. అలాగే మండల పరిధిలోని వన్నూరు క్యాంప్ గ్రామానికి రూ.4.70కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆలూరు ఇన్‌చార్జ్ వీరభద్రగౌడ్ మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి కోసం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన పల్లె పండుగ కార్యక్రమం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ఈ పల్లె పండుగ కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వ రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి ఉందని, రాష్ట్రంలో ప్రతి మారుమూల గ్రామంలో అభివృద్ధి పనులు చేపడతామన్నారు. వేదావతి, నగరడోణ రిజర్వాయర్లు త్వరితగతిన పనులు ప్రారంభిస్తామన్నారు. ప్రాజెక్టులు పూర్తయితే దాదాపుగా 80వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని వేదావతి, నగరడోణ రిజర్వాయర్ కింద ఉన్న భూములు సస్యశ్యామలమవుతాయన్నారు. వేదావతి, నగరడోణ రిజర్వాయర్ల నిర్మాణం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుపోయామని ఆయన సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే పనులు ప్రారంభించేలా చర్యలు చేపడతామని ఆయన హామీ ఇచ్చారన్నారు. ఇంతకుముందు మండల కేంద్రమైన హోళగుందలో మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చలువాది రంగమ్మ తనయుడు పంపాపతి, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ శ్రీ సిద్ధేశ్వరస్వామి ఆలయ ధర్మకర్త రాజపంపాన గౌడ్, ఆలూరు మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ పంపాపతి, ఎర్రిస్వామిలు దాదాపుగా రూ.50లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీలకు భూమిపూజ చేశారు. గ్రామంలో సెకండ్ ఫేస్‌లో ఫిబ్రవరి, మార్చికి సీసీరోడ్లు, డ్రైనేజీలు మళ్లీ పున:ప్రారంభిస్తామని వారు తెలియజేశారు. అనంతరం తేదేపా సీనియర్ నాయకుడు మిక్కిలినేని ప్రసాద్ వీరభద్రగౌడ్‌ను గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఆర్ డీఈ మనోహర్, పీఆర్ ఏఈ యమునప్ప, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్, సుగుణ కన్‌స్ట్రక్షన్ ఎండి యోగేశ్వరరెడ్డి, కూటమి పార్టీ సీనియర్ నాయకులు కాడప్ప, అబ్దుల్ సుభాన్, అబ్దుల్ రహిమాన్, దిడ్డి వెంకటేష్, రాష్ట్ర మైనార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి ఆదాం, యోగప్ప, యువనాయకుడు మొయిన్, తిక్కస్వామి, జాకీర్, రమేష్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, బీజేపీ నాయకుడు ఏ.ఎన్.ప్రసాద్, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు మల్లికార్జున, బుడగజంగాల రామాంజి, జనసేన మండల కన్వీనర్ అశోక్, కో కన్వీనర్ వరాల వీరేష్, సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మౌళిక వసతుల కల్పనకు రూ.10 కోట్లు మంజూరు

- గ్రామాలను అభివృద్ధి చేయడమే సిఎం లక్ష్యం
- అభివృద్ధిని గాలికొదిలేసిన వైసిపి ప్రభుత్వం
- మంత్రాలయం టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి

**మంత్రాలయం, అక్టోబర్ 20, ప్రభాతవార్త:** మంత్రాలయం నియోజకవర్గంలో మౌళిక వసతుల కల్పనకు సిఎం చంద్రబాబు రూ.10 కోట్లు మంజూరు చేశారని, రాష్ట్రంలో ఉన్నఅన్ని గ్రామాలను అన్నివిధాలుగా అభివృద్ధి చేయడమే సిఎం చంద్రబాబు లక్ష్యమని మంత్రాలయం టిడిపి ఇంఛార్జ్ నల్లగౌను రాఘవేంద్రరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మాధవరం, మంత్రాలయం గ్రామాల్లో నిర్వహించిన పల్లెపండుగ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా వీరికి మంత్రాలయం టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బాణసంచాతో ఘనంగా స్వాగతం పలికారు. మాధవరం, మంత్రాలయం గ్రామాల్లో ప్రభుత్వం మంజూరు చేసిన నూతన సిసిరోడ్ల నిర్మాణాలకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని గాలికి వదిలేసిందన్నారు. ఏగ్రామంలో ఒక్క సిమెంటురోడ్డు కూడా వేయలేదని విమర్శించారు. మాధవరంలో రూ.40 లక్షలతో, మమంత్రాల యంలో రూ.40 లక్షలతో మొత్తం రెండు గ్రామాల్లో రూ.80 లక్షలతో నిర్మంచబోయే నూతన సిసిరోడ్లకు భూమిపూజ చేయడం జరిగిందన్నారు. త్వరలోనే పనులు ప్రారంభించి రోడ్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. కావున నియోజకవర్గంలోని ప్రజలు ఏ సమస్య ఉన్నా తమదృష్టికి తెలపాలన్నారు. సమస్యల పరిష్కారానికి తప ్పకుండా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రఘునాథ్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, చావడి వెంకటేష్, లక్ష ్మయ్య, టిడిపి పట్టణ అధ్యక్షులు వరదరాజులు, స్కూల్ చైర్మెన్ మ్రడి నతానియేలు, రచ్చుమర్రి తలారి హనుమంతు, ఎంపిడిఓ శోభారాణి, పిఆర్ఏఈ మల్లయ్య, ఏపిఓ తిమ్మారెడ్డి, ఏపిఎం రాజశేఖర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు పవన్, శివ, కవిత, భీమేష్ తదితరులు పాల్గొన్నారు.



# యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయానికి.. నూతన ఈవో



**బనగానపల్లెరూరల్, అక్టోబర్20, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం నూతన కార్యనిర్వహణాధికారిగా బి.చంద్రుడు బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు యాగంటిపల్లె ఉపసర్పంచ్ బండి మౌళీశ్వరరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, లోకనాథ్ శర్మ, దేవుడు, ఆలయ సిబ్బంది ఈవోకు పూలమాలలతో శేషవస్త్రంతో సత్కరించి ఆహ్వానించారు. తదనంతరం ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ ఈవోకు వేద ఆశీర్వచనాలు పలికారు.

# రెవెన్యూ అసోసియేషన్ బలోపేతం

: సభ్యుల ఎన్నిక ఏకగ్రీవం
: సభ్యుల ఆమోదంతోనే నిర్ణయాలు
- నూతన జిల్లా అధ్యక్షుడు సి. నాగరాజు

**కర్నూలు, అక్టోబరు 20, ప్రభాతవార్త :** ఆంధ్ర ప్రదేశ్ రెవెన్యూ అసోసియేషన్‌ను మరింత బలోపేతం చేయడమే లక్ష్యమని, తీసుకునే ప్రతి నిర్ణయమూ సభ్యుల ఆమోదంతోనే తీసుకుంటామని ఏపీఆర్ఎస్ఏ కర్నూలు జిల్లా నూతన అధ్యక్షుడు సి.నాగరాజు తెలిపారు. ఇటీవల కర్నూలు జిల్లా అధ్యక్ష పదవికి గిరికుమార్ రెడ్డి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఆదివారం అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అల్లంపాటి పెంచల రెడ్డి ఆధ్వర్యంలో కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో కర్నూలు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాలుగు డివిజన్ల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సి. నాగరాజు, జిల్లా కార్యదర్శి ఎం. లక్ష్మీ రాజు మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ( ఆర్గనైజింగ్ సెక్రటరీగా) కే. రజనీకాంత్ రెడ్డి తో ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ బైలాస్‌ను అనుసరించి వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు సి. నాగరాజు మాట్లాడుతూ రెవెన్యూ అసోసియేషన్ సభ్యుల సహకారం, సమన్వయంతోనే ముందుకెళ్తామని పేర్కొన్నారు. ఆ తరువాత జిల్లా కార్యదర్శి లక్ష్మీరాజు మాట్లాడుతూ సభ్యుల ఆమోదంతోనే అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకోవడం సంతోషంగా ఉందని, ఎవరిని నొప్పించకుండా పని చేస్తానని హామీ ఇచ్చారు.

**ఏపీఆర్ఎస్ఏకు బాధ్యతగా ఉంటా: రజినికాంత్ రెడ్డి,**

ఏపీ రెవెన్యూ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులందరికీ రజినికాంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. పదవిని బాధ్యతగా స్వీకరించి.. ఏపీఆర్ఎస్ఏ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అసోసియేషన్ ఒకరిపై ఆధారపడి కొనసాగదని, తీసుకున్న ప్రతి నిర్ణయం సభ్యులందరితో చర్చించి తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సుస్పష్టం చేశారు. రాష్ట్రంలోనే ఏపీఆర్ఎస్ఏ బలోపేతానికి కృషి చేయడంతోపాటు మంచి పేరు తీసుకువచ్చేలా కృషి చేస్తానని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రజినికాంత్ రెడ్డి వెల్లడించారు.

# కర్ణాటక బస్సు ఢీకొని యువకుడు మృతి



**మంత్రాలయం, అక్టోబర్ 20, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామానికి చెందిన ఓ యువకడు కర్ణాటక బ స్సు ఢీకొని మృతిచెందిన సంఘటనఆదివారం చోటు చేసుకుంది. వివరాల మేరకు గ్రామానికి చెందిన కురువ వీరేష్(32) అనే యువకుడు తనసొంత పనుల నిమిత్తం కర్ణాటకలోని గిల్లేస్గూరు క్యాంపుకు వెళ్ళి మాధవరం గ్రామానికి తిరిగి వెళుతుండగా పాత తుంగభద్ర గ్రామం సమీపంలో మంత్రాలయం నుండి రాయచూరు వెళుతున్న ఒకర్ణాటక బస్సు ముందుగా వెళెతున్న కారును ఓవర్‌టేక్ చేయబోయి రోడ్డుపై వెళుతున్న వీరేష్‌ను బలంగా ఢీకొంది. ఈ సంఘటనలో వీరేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న ఇడపనూరు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతిచెందిన వీరేష్‌కు భార్య రామలక్ష్మి, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇడపనూరు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేయడంలో చంద్రబాబు విఫలం




**ఆదోని, అక్టోబరు 20, ప్రభాతవార్త** సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పూర్తిగా విఫలం చెందారని కర్నూలు జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు లక్కీటు రామ్ పుల్లయ్య యాదవ్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రమేష్ యాదవ్‌లు తీవ్రంగా ఆరోపించారు. ఆదివారం పట్టణంలోని తిమ్మారెడ్డి బస్టాండ్ నందు ఆర్టీసి బస్సులో ప్రయాణం చేస్తున్న మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తానన్న వాగ్దానాన్ని గుర్తుచేశారు. అలాగే వారితో కలిసి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తానన్న ప్రభుత్వంపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 20లక్షల మంది మహిళలుపైగా ఆర్టీసి బస్సులో ప్రయాణం చేస్తుంటారని ఇలా వారికి రవాణా ఖర్చు భారం తగ్గించేలా ప్రభుత్వం తమ వాగ్దానం నిలుపుకోవాలన్నారు. పక్క రాష్ట్రాలు కర్ణాటక, తెలంగాణలో ప్రభుత్వాలు ఏర్పాటైన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కాంగ్రెస్ పార్టీ కల్పించిందని గుర్తుచేశారు. గత వైసిపి ప్రభుత్వ దారిలో నేడు చంద్రబాబు ప్రభుత్వం నడుస్తుందని మద్యం రేట్లు ఏమాత్రం తేడా లేకుండా అదే రేట్లు ఉంచి మందుబాబుల జేబులకు చిల్లులు పెడుతున్నారన్నారు. ఉద్యోగులకు ఉద్యోగాలు లేవు..మహిళలకు అవసరాలు లేవు.. కల్లిబొల్లి మాటలు చెప్పి వందరోజుల పండుగ మరియు పల్లెపండుగ అని ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ఉపాధ్యక్షులు దిలీప్‌దోకా, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతిరావు, పట్టణ మాజీ అధ్యక్షులు సాయినాథ్, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు దేవిశెట్టి వీరేష్, ఎన్ఎస్‌యుఐ నాయకులు శ్రీనిత్, ఎస్‌సి సెల్ నాయకులు మాణిక్‌రాజు, నిసర్ అహ్మద్, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

# గొల్ల శిరీషా హత్య కేసులో ముద్దాయిలు అరెస్టు

**నందికొట్కూరు, అక్టోబర్ 20, ప్రభాతవార్త:** మండల పరిదిలోని నాగటూరు గ్రామంలో సంచలనం రేపిన గొల్ల శిరీషా హత్య కేసులో ముద్దాయిలను అరెస్టు చేసినట్లుగా పట్టణ సి.ఐ.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆదివారం రాబడిన సమాచారం మేరకు ఎస్సై ఎం.చంద్రశేఖర్ మరియు సిబ్బందితో వెళ్ళి పట్టణ సమీపంలోని ఉర్దు మదరసా వద్ద ముద్దాయిలైన గొల్ల కురుమన్న, గొల్ల నరసింహ్మ, గొల్ల మహేశ్వరి లను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లుగా సి.ఐ.తెలిపారు.



# చంద్రబాబుతోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి

- నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య



**పాములపాడు, అక్టోబర్ 20, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధ్యమని నందికొట్కూరు ఎమ్మెల్యే గితా జయసూర్య అన్నారు. ఆదివారం పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కృష్ణారావు పేట, తుమ్మలూరు గ్రామాల్లో సీసీ రహదారుల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈసందర ్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలోనే అన్నిప్రాంతాల అభివృద్ధి, సంక్షేమం, అందరికి మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. సిఎం చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడని తెలిపారు. పల్లె పండుగతోనే నిధులు గ్రామ పంచాయితీలకు మంజూరు అయ్యాయని వివరించారు. క్షేత్రస్థాయిలో రహదారుల నిర్మాణాన్ని నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని అధికారులకు అదేశించారు. ఈకార్యక్రమంలో ఎంపీడిఓ చంద్రశేఖర్, ఏపీఓ విమలమ్మ, పిఆర్ ఏఈ రాఘవేంద్ర ప్రసాద్, టిడిపి నాయకులు సురే ంద్రనాథ్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, రామకృష్ణ, శేఖర్, ఇబ్రహీం, వెంకటస్వామి, యేసేపు, జనసేన నాయకులు రాము, బిజెపి నాయకులు దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈరన్న స్వామి దేవాలయానికి రూ.15వేలు విరాళం

:- ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి



**చిప్పగిరి, అక్టోబరు 20, ప్రభాతవార్త** హోళగుంద మండల కేంద్రంలో ఈరన్న స్వామి దేవాలయానికి రూ.15వేలను ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి ఆదివారం విరాళం అందచేశారు. హోళగుంద గ్రామానికి చెందిన ఈరన్న స్వామి కమిటీ సభ్యులు చిప్పగిరిలో ఎమ్మెల్యే స్వగృహానికి వచ్చి ఆర్థిక సహాయం చేయమని అడగడంతో స్పందించిన ఎమ్మెల్యే విరుపాక్షి తనవంతుగా రూ.15వేలు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణాలకు, మంచి కార్యాలకు, పేద విద్యార్థుల చదువులకు తనవంతుగా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. దేవుడు నియోజకవర్గ ప్రజలను మంచి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఆలూరు నియోజకవర్గం అభివృద్ధికి శక్తివంచన లేకుండ కృషి చేస్తానన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు జగన్‌మోహన్‌రెడ్డి పిలుపుమేరకు పార్టీ కోసం, పార్టీ అభివృద్ధి కోసం ఎల్లవేళల కృషి చేస్తానని పేర్కొన్నారు.

# సారా విక్రేత అరెస్ట్

**కొలిమిగుండ్ల, అక్టోబర్20, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లె గ్రామంలో కొలిమిగుండ్ల సీఐ రమేష్‌బాబు, ఎస్ఐ వెంకటేశ్వర్లు మరియు స్టేషన్ సిబ్బందితో కలిసి కార్డన్‌సెర్చ్ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా అంకిరెడ్డిపల్లె గ్రామంలో చింతలాయిపల్లె రోడ్డులో గల దానమయ్య ఇంటి వద్ద 20లీటర్ల నాటుసారా పట్టుబడగా దానమయ్య అలియాస్ బొంగు అనే వ్యక్తి పై నాటుసారా కేసు నమోదుచేసినట్లు కొలిమిగుండ్ల సీఐ రమేష్‌బాబు తెలిపారు.

# అంతర్ జిల్లా దొంగులు అరెస్టు 11 బైకులు స్వాదీనం



**కోవెలకుంట్ల, అక్టోబరు 20, ప్రభాతవార్త** నంద్యాల జిల్లా యస్‌పి అదిరాజ్‌సింగ్ రాణా, అదనపు యస్‌పి యుగందర్‌బాబు, అళ్లగడ్డ డియస్‌ని రవికుమారు పర్యవేక్షణలో వారి అదేశాల మేరకు అంతర్ జిల్లా బైకుల దొంగలను అరెస్టు చేసినట్లు సిఐ హనుమంత నాయక్ చెప్పారు నంద్యాల, కడప జిల్లాలకు సంబందింఇచ రాబడిన సమాచారము మేరకు ముగ్గురు దొంగలను అరెస్టు చేసి వారి వద్దనుండి 11 బైకులు స్వాదీనము చేసుకున్నామని సిఐ చెప్పారు. ముద్దాయిలువుశేనిన్‌వలి, జమ్మలమడుగు టౌన్, షేక్ ఫజిల్ ప్రొద్దుటూరుటౌన్, వాదనపల్లి అమీర్‌మైదుకూరు టౌన్ వీరి ముగ్గురిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచినట్లు సిఐ చెప్పారు..

# పార్టీ ద్రోహులకు నామినేటెడ్ పదవులా..?

- తెదేపా యువ నాయకుడు హెబ్బటం వన్నూరప్ప



**ఆలూరు, అక్టోబరు 20, ప్రభాతవార్త** తల్లిలాంటి తెలుగుదేశం పార్టీకి ద్రోహం చేసిన వారు నామినేటెడ్ పదవులు ఎలా అడుగుతారని తెదేపా యువ నాయకుడు హెబ్బటం వన్నూరప్ప ప్రశ్నించారు. శనివారం టిడిపి పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌రావుని కలిసి ఆలూరు నియోజకవర్గ సమస్యలు వారి దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా సాధారణ ఎన్నికల్లో వైసిపి పార్టీతో కుమ్మక్కు అయ్యి రాజకీయాలు చేసి వీరభద్రగౌడ్ ఓటమికి ప్రయత్నాలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి అధికారంలోకి రాగానే పార్టీ పెద్దలను కలిసి నామినేటెడ్ పదవులు కావాలని అడగడం విడ్డూరంగా ఉందని అధ్యక్షుల వారికి వివరించారు. ఆలూరు నియోజకవర్గం ఏర్పడినప్పటి నుండి మాలలకు పార్టీలో సరైన స్థానం కల్పించలేదని ఈసారి పదవులు కల్పించాలని కోరారు. అందుకు రాష్ట్ర అధ్యక్షులు కూడా సానుకూలంగా స్పందించి మంచి పదవులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదోని టిడిపి సీనియర్ నాయకులు రంగన్న, లక్ష్మినారాయణ, అడ్వకేట్ జనార్థన్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# గడ్డిమందు సేవించి వ్యక్తి ఆత్మహత్య



**మంత్రాలయం, అక్టోబర్ 20, ప్రభాతవార్త:** మంత్రాలయం మండలం మాధవరం పోలిస్ స్టేషన్ పరిధిలోని మాలపల్లి గ్రామంలో గడ్డి మందు సేవించి ఓ వ్యక్తిఆత్మహత్యకు పాల్పడ్డాడు. మాధవరం ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన బోయ బోడబండ వీరేష్(41) అనేవ్యక్తి తనకున్న కడుపునొప్పి భరించలేక శనివారం ఇంటిలో ఉన్న గడ్డిమందు సేవించి ఆత్మహత్య చేసుకోవాలని అనుకున్నాడు. అందులో భాగంగానే గడ్డిమందు సేవించాడు. గడ్డి మందు సేవించిన వీరేష్‌ను కుటుంబ సభ్యులు గమనించి మెరుగైన వైద్యం నిమిత్తం ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే కోలుకోలేక వీరేష్ ఆదివారం మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# అనుమానస్పదంగా గుర్తితెలియని వ్యక్తి మృతి

: సంఘటన స్థలాన్ని పరిశీలించి సిఐ ఓబులేసు
: మృతుకి గల కారాణాలపై దర్యాప్తు చేస్తాం

**ఆత్మకూరు, అక్టోబర్20, ప్రభాతవార్త:** పట్టణ చివారులోని దుద్యాల రస్తా సమీపంలో ఆర్‌డిటి కాలనీ దగ్గరలో ముళ్ళ పొదలో అనుమానస్పదంగా ఓ గురు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. ఆత్మకూరు అర్బన్ సిఐ ఓబులేసు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి దుద్యాల రోడ్డు సమీపంలో 100మీటర్ల అడుగులలో 45సంవత్సరాలు వయస్సు ఉన్న వ్యక్తి నోట్లో నురుగు వచ్చి చనిపోయిన్నట్లు పోలీసులు గుర్తించామన్నారు. ఇతని నలుపు, తెలుపు గడ్డం సుమారు 5అడుగుల ఎత్తు ఉన్నట్లు తెలిపారు. ఇతని పేరు, ఊరు తెలిసిన వారు వెంటనే ఆత్మకూరు పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు.



# జాతీయస్థాయి యోగా పోటీలలో జిల్లా క్రీడాకారులు రాణించాలి



**కర్నూలు హాస్పిటల్, అక్టోబర్ 20, ప్రభాతవార్త:** ఈనెల 24 నుంచి 27 వరకు హిమాచల్ ప్రదేశ్‌లోని ఉనాలో జరగే 49వ జాతీయస్థాయి సబ్ జూనియర్ బాలబాలికల విభాగంలో కర్నూలు జిల్లా క్రీడాకారులు పాల్గొని సత్తాచాటి పతకాలతో తిరిగి రావాలని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు, జిల్లా యోగా సంఘం చైర్మన్ శ్రీధర్‌రెడ్డి, జిల్లా యోగా సంఘం అధ్యక్షుడు లక్ష్మీకాంతారెడ్డిలు అన్నారు. ఆదివారం కర్నూలు నగరం నుండి జాతీయస్థాయి పోటీలకు వెళ్తున్న క్రీడాకారులకు ఆయన వీడ్కోలు పలికారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటివరకు కర్నూలు జిల్లా నుంచి 110 మంది క్రీడాకారులు జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించి పాల్గొనడం గర్వకారణంగా ఉందన్నారు. జాతీయస్థాయిలో సత్తాచాటి పతకాలు సాధిస్తే నజరానా అందిస్తారని తెలిపారు. జాతీయస్థాయికి ఎంపికైన క్రీడాకారులు బాలికల విభాగంలో మనశ్రీ, కృష్ణప్రియ, బాలుర విభాగంలో లిఖీత్, సాకేత్, సాత్విక్, రూపా మోహన్, మోహన్‌నాయుడు, మహమ్మద్ ఆశాజ్‌లు ఉన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా యోగా సంఘం కార్యదర్శి అవినాశ్‌శెట్టి, జిల్లా యోగా సంఘం సభ్యులు విజయ్‌కుమార్, శ్రీనివాసులు, మునిస్వామి, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.